విజయవాడ వార్త



# పార్టీలకు అతీతంగా అర్హులందరికీ పింఛన్లు: నూజివీడు ఎమ్మెల్యే మేకా ప్రతాప్

చాట్రాయి,ఆగస్టు1,ప్రభాతవార్త : సుపరిపాలనతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిరస్థాయిగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని నూజివీడు శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు అన్నారు.సోమవారం చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో



కొత్తగా 800 మందికి పింఛన్లు మంజూరు కాగా లబ్దిదారులకు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికంరలో ఉండగా జన్మభూమి కమిటీ సభ్యులు సిఫార్సు చేసిన వారికే పింఛన్లు వచ్చేవని కేవలం పసుపు చొక్కా వేసుకుంటేనే వచ్చేదని నేడు పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందించే ముఖ్యమంత్రిని ఓడించే దమ్ము ఎవ్వరికీ లేదని చెప్పారు. మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్.పి.టి.సి. దేశిరెడ్డి రాఘవరెడ్డి, చెలికాని సత్యధర్మారావు, కారంగుల శ్రీనివాసరావు, దామెర ప్రసాద్‌బాబు, పాములపాటి ప్రసాద్‌రెడ్డి, పుచ్చకాయల సుబ్బారెడ్డి, మిద్దె బాలకృష్ణ, మిద్దె శివాజీ, పర్సా చెన్నారావు,చింతకుంట్ల వేంకటేశ్వరరావు,పామర్తి నాగేశ్వరరావు, పుచ్చకాయల అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నక్యాంటీన్‌లో 610 మందికి భోజనాలు



జగ్గయ్యపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త : జగ్గయ్యపేట పట్టణంలో రోజూవారి కూలీలు, నిరుపేద వృద్ధులు, కార్మికుల కోసం టిడిపి విజయవాడ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్‌ను నిత్యం నిర్వహించటంలో పార్టీ నాయకులు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. 25వ రోజు సోమవారం మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన చిరుమామిళ్ళ బాలకృష్ణప్రసాదు తన తలిదండ్రులైన దివంగత వెంకట వరప్రసాద్ రామలక్ష్మి పేరుతో అన్నదానానికి వితరణ అందించగా భోజనాల వడ్డింపులో రాజగోపాల్, బాలకృష్ణ ప్రసాదు పాల్గొన్నారు. 610 మందికి అన్న క్యాంటీన్‌లో భోజనాలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతల సీతరామయ్య, మైనేని రాధాకృష్ణ, పేరం సైదేశ్వరరావు, బొందిలి బాలాజీసింగ్, షేక్ అక్బర్, షేక్ షరీఫ్, ఇనుపనుర్తి రాజు, కె సైదులు, చౌదరి తిరుపతిరావు, మాదినేని వెంకట్రావు, లగడపాటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం: ప్రజల అవస్థలు

మొవ్వ, ఆగస్టు 1, ప్రభాతవార్త : గ్రామ పంచాయితీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తమకు అవసరమైన సమాచారం తెలుసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు పారదర్శకంగా పరిపాలన సాగాలనే ఆలోచనతో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం కొంతమంది అధికారుల నిర్లక్ష్యంతో అభాసుపాలౌతుంది. వివరాల్లోకి వెళితే మొవ్వ మండల




పరిధిలోని భట్లపెనుమర్రు గ్రామంలో పంచాయితీ అధికారులు వ్యవహరిస్తున్న తీరు ప్రజలను విస్మయానికి గురి చేస్తుంది. సమాచార హక్కు చట్టం సంబంధించిన వివరాలు తెలిపే బోర్డులో దాదాపు సంవత్సరం క్రితం బదిలీపై వెళ్లిన అధికారితో పాటు నెలరోజుల క్రితం బదిలీ అయిన అధికారుల పేర్లు అలాగే ఉండటం గమనార్హం. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు అధికారులు వస్తుండటంతో పంచాయితీ కార్యాలయం ముందు సిబ్బంది ఈ బోర్డును ఏర్పాటుచేశారు. అయితే ఈ బోర్డులో ఉన్న తప్పులను పై అధికారులు సైతం గుర్తించకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. గ్రామ సచివాలయంలో పంచాయితీ సిబ్బందితో పాటు సచివాలయ సిబ్బంది, దాదాపు 30 వాలంటీర్లు ఉన్నప్పటికీ ఈ విషయాలను గమనించకుండా ప్రతిరోజు ఈ బోర్డు బయట ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటువంటి పొరపాట్లు లేకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మసీద్ ఏ అక్సా నిర్మాణానికి వితరణ

జగ్గయ్యపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త :జగ్గయ్యపేట మండలం జయంతిపురం గ్రామంలో నూతనంగా నిర్మించే మసీద్ ఏ అక్సా నిమిత్తం నియోజకవర్గ ముస్లిమ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సత్తార్ రూ.13 వేల వితరణను మాజీ ఎంఎల్ఏ, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



చేతుల మీదుగా సోమవారం మసీదు కమిటి సభ్యులకు అందజేశారు. కర్యాక్రమంలో సంకా వెంకట్రావు, షేక్ అక్బర్, నకిరికంటి వెంకట్, పేరం సైదేశ్వరరావు, కర్ల జోజి, కటికల అనిల్‌కుమార్, షేక్ షరీఫ్, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# 'పేదలకు రేషన్‌ను సక్రమంగా పంపిణీ చేయాలి'

ఎ కొండూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పిలుపు మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు నిత్యవసర సరుకులు అవకతవకలు లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలని, ఉచిత



బియ్యం పంపిణీ చేయాలని, డిమాండ్ చేస్తూ టిడిపి శ్రేణులు సోమవారం నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిపి వాసం మునియ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఉప సర్పంచ్ వనపర్ల డేవిడ్ రాజు. పార్టీ సీనియర్ నాయకుడు దాడి రామారావు పాల్గొని మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ షాపుల ద్వారా పేదలకు అన్ని రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ఆదుకున్నామని, కాని నేడు వైసిపి ప్రభుత్వం చౌక డిపోల్లో సరుకుల ధరలు పెంచి సరుకుల్లో కోత విధించారని దీనివల్ల పేదలు బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు శక్తిలేక ఢీలా పడుతున్నారని అన్నారు. మాజీ సర్పంచ్ డి.దుర్గారావు, భీమాల నాగేశ్వరరావు, ప్రసాద్ నాయక్, సగ్గుర్తి శ్రీనివాసరావు, గొర్ల రమేష్‌రెడ్డి, రామ్ నాయక్ తదితరులు పాల్గొని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆర్ఐ స్రవంతికి తమ డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని సోమవారం అందచేశారు.

# ఓటరు కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలి: కలెక్టర్ రంజిత్‌భాషా

మచిలీపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త : ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటరుకార్డును ఆధార్ నెంబర్‌కు లింక్ చేసుకోవాలని, అందుకు 6-బి ఫారమ్ సమర్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాషా పేర్కొన్నారు. ఆయన సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని స్పందన మీటింగ్ హాలు నందు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, సి.ఎస్.ఓలతో ఓటర్ల జాబితా సవరణ అంశంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి డిసెంబర్ వరకు ఓటర్‌కార్డుతో ఆధార్‌కార్డును లింక్ చేసే కార్యక్రమం నిర్వహించబడుతుందని, అందుకు అధికారులు ఇంటింటికి తిరిగి 6-బి ఫారమ్ ద్వారా మాన్యువల్‌గా లింక్ చేస్తారని, ఇదే విధానాన్ని ఎన్.వి.ఎస్.పి, ఓటర్ పోర్టల్, వి.హెచ్.ఏ యాప్‌లతో ఆన్‌లైన్ ద్వారా ఓటర్లే సొంతంగా లింక్ చేసుకోవచ్చని తెలియచేశారు. ఆధార్‌కార్డు లేని వారు జాతీయ ఉపాధిహామి కార్డు, ఫోటో కలిగిన బ్యాంక్ పాస్‌బుక్, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, ఆర్.జి.ఐ వారి స్మార్ట్ కార్డు, ఇండియన్ పాస్‌పోర్టు, ఫోటో కలిగిన పెన్షన్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగులైతే గుర్తింపు కార్డు, ఎం.పిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వారికిచ్చే అధికారిక గుర్తింపు కార్డు, కేంద్ర ప్రభుత్వం జారీ చేసే యూనిక్ గుర్తింపు కార్డు వంటివి సమర్పించవచ్చని వివరించారు. డిఆర్ఓ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# 'జాతీయగీతం, జాతీయ పతాకాన్ని గౌరవిద్దాం'

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 1, ప్రభాతవార్త : జాతీయగీతం, జాతీయ పతాకం మరియు జాతీయ ప్రతిజ్ఞలను నేటి ప్రభుత్వాలు మర్చిపోయేలా చేస్తున్నాయని, వాటిని కాపాడుకునే సామాన్య మానవుని ప్రయత్నాలను తక్కువగా చూడవద్దని ప్రజాపతి నేషనల్ యాంతం, నేషనల్ ఫ్లాగ్ ట్రస్ట్ అండ్ సొసైటీ



సభ్యులు కోరారు. వారు సోమవారం కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాషాను కలిసి నేడు మొవ్వ మండలంలోని భట్లపెనుమర్రు గ్రామంలో జరగబోయే పింగళి వెంకయ్య జన్మదిన వేడుకలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ జాతీయగీతం, జాతీయ పతాక చరిత్రలకు 100 సంవత్సరాలు నిండిన సందర్భంగా శత వార్షికోత్సవ ఉత్సవాలను జరుపుకోవడం ప్రతి భారతీయుడి జన్మ హక్కు, నైతిక హక్కు, రాజ్యాంగ హక్కు అని వెల్లడించారు. ఈ హక్కులను గౌరవించడం ప్రతి భారతీయుని యొక్క బాధ్యత అని, వీటిని నిర్లక్ష్యం చేయడం దేశద్రోహమని, జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జన్మదినం మరియు జాతీయ పతాక స్ఫూర్తికి 101 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భట్లపెనుమర్రులో 101 జాతీయ పతాకాల ఆవిష్కరణ జరుగుతుందని, ఈ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని కలెక్టర్‌ను కోరారు.

# తిరునక్షత్ర విశేష పూజలు, అభిషేకాలు

జగ్గయ్యపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త :పట్టణంలోని విజయవాడ రోడ్‌లోగల రుక్మిణీ సత్యభామ సమేత శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఆండాళ్ అమ్మవారి తిరునక్షత్రం సందర్భంగా సోమవారం విశేష పూజాది అభిషేకములను నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో



ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పీఠంపై ఆండాళ్ (గోదామాత) అమ్మవారి ఉత్సవ మూర్తిని నిలిపి పాలు, తేనె పలు రకాల పండ్ల రసాలతో అభిషేకం, సహస్రధార పుష్పార్చన, తీర్థప్రసాద గోష్టిని ఆలయ అర్చకులు శ్రీరంగం శ్రీనివాసా చార్యులు నిర్వహించారు. అమ్మవారికి నూతన వస్త్రాలతో అలంకరించి కర్పూర హారతు లిచ్చారు.

# 'ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కిడ్నీ డయాలసిస్ రోగుల మృతి'

ఎ కొండూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం పెద్ద తండా ఎస్టీ నూతన గ్రామ పంచాయితీకి చెందిన జరబల రాంబాబు (40) మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ గత 8 నెలలుగా డయాలసిస్ చేయించుకుంటూ ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయకపోవడంతో



సోమవారం మృతి చెందాడని సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యుడు సిహెచ్ బాబూరావు ఆరోపించారు. ఈ సందర్భంగా రాంబాబు మృతదేహాన్ని బాబూరావు, పార్టీ నాయకులు సందర్శించి ప్రభుత్వ నిరంకుశ వైఖరివల్లే ఈ మండలంలో కిడ్నీ రోగులు, ముఖ్యంగా గిరిజనులు, దళితులు, ఇతర వర్గాల ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారని, తిరువూరు ఎమ్మెల్యే అధికారులు వెంటనే వచ్చి మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, రోగులకు పెన్షన్ వెంటనే మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మృతుడు రాంబాబు మృతదేహం వద్ద కామ్రేడ్ బాబూరావు సిపిఎం పార్టీ నాయకులు ఆందోళన ఉధృతం చేశారు. మృతదేహాన్ని ఇన్‌చార్జ్ తహశీల్దార్ గద్దం బాలకృష్ణారెడ్డి ఆర్ఐ స్రవంతి సందర్శించారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ప్రారంభం

కృత్తివెన్ను, ఆగస్టు 1 ప్రభాతవార్త: కృత్తివెన్ను మండలం మాట్లం గ్రామ పంచాయతీ నందు సోమవారం బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా సిడిపిఓ సముద్రవేణి మాట్లాడుతూ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు ఇవ్వాలని, బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు తల్లిపాలు ఇస్తూ పోషకాహారం అందించాలన్నారు. ఏసిడిపిఓ ఆనంద్ తల్లులు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రేవు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ఏడుకొండలు, గ్రామ పెద్దలు శ్రీను, గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# 'వైకాపా పాలనలో రేషన్ వ్యవస్థ నిర్వీర్యం'

జగ్గయ్యపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త : రాష్ట్రంలో రేషన్ వ్యవస్థను నిర్వీర్యంచేస్తున్న సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆహార భద్రతను ప్రశ్నార్థకంచేశారంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఉదయం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ప్రజలకు ఆహార భద్రత అనేది రాజ్యాంగ బద్ధంగా సిద్ధించిన హక్కు అన్నారు. దశాబ్దాల కాలంగా అమలువున్న ఆహార భద్రత కార్యక్రమాలకు గత కొద్ది రోజులుగా వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం తిలోదకాలిచ్చిందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలపై నియంత్రణ కొరవడిందన్నారు. రేషన్ దుకాణాల్లో ఇచ్చే సరుకుల్లో నాణ్యత అంతంత మాత్రంగానే ఉంటోందని, కందిపప్పు, పంచదార ధరల్ని అమాంతం పెంచేయడంతో కార్డు దారులకు అదనపు భారం పడుతోందన్నారు. జగ్గయ్యపేట మండల పరిధిలో వందలాది రేషన్ కార్డులు రద్దయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2019కి ముందు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రేషన్‌షాపుల్లో



రూపాయికి కిలో బియ్యం, రూ.12లకు గోధుమపిండి, ఒక రూపాయి వంతునే కిలో అయోడైజ్డ్ సాల్ట్, జొన్నలు, రాగులు, చిరుధాన్యాలు, మహిళలకు సబ్సిడీతో శానిటరీ ప్యాడ్స్ వంటివి దాదాపు 8 రకాల వస్తువులను అందించినట్లు గుర్తుచేశారు. సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ పండుగలకు రూ.500ల కోట్ల వ్యయంతో పండుగ కానుకలను రాష్ట్రంలోని 1.47 కోట్ల రేషన్ లబ్ధిదారులకు పంపిణీచేయటం జరిగిందన్నారు. అన్ని సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులే ప్రామాణికంగా చేసిన సిఎం జగన్మోహనరెడ్డి రకరకాల కారణాలు చూపిస్తూ రాష్ట్రంతో 18.72 లక్షల రేషన్ కార్డులను తొలగించటం దారుణమన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని గతంలో మాదిరిగా అన్ని రకాల సరుకుల్ని కూడా రేషన్ వ్యవస్థలో కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు, కౌన్సిలర్లు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కట్టా వెంకటనరసింహారావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, గట్టిడి దుర్గాప్రసాదు, షేక్ సత్తార్, గట్టిడి దుర్గాప్రసాదు, గింజుపల్లి రమేష్, ధూళిపాళ లక్ష్మణరావు, మున్సిపల్ కౌన్సిలర్లు సామినేని మనోహర్, కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, ఎన్ వెంకట్, ఇర్రి నరసింహారావు, సంగెపు బుజ్జిబాబు, గెల్లా వైకుంతేశ్వరరావు, జి నాగరాజు, కంచేటి గీతారాణి, సూర్యదేవర రాంప్రసాదు, వేదులపురి సైదా, గుత్తా సురేష్, కర్ల జోజి, అన్వర్, గద్దె రామలక్ష్మి, రాటకొండ విశ్వేశ్వరరావు, వల్లూరి వెంకటేశ్వర్లు, వేముల రామకృష్ణ, కె అనిల్, ఎం శౌరి, కె సైదులు,షేక్ అస్లాం, జి భాస్కరరావు, డి ఆనంద్, కె రాఘవ, షేక్ జమీర్, ఎం కోటేశ్వరరావు, బి బాలాజీసింగ్, చిలుకూరి కార్తీక్, కె సూర్యప్రకాష్, ఎనికే గోపి, మల్లెల కనకరాజు, అనుమాల జయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'బూస్టర్ టీకా తీసుకోండి'

ఎ కొండూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు పాలకేంద్రం వద్ద గత నెల 15న వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు




చేసిన కరోనా బూస్టర్ వ్యాక్సినేషన్ కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ మోర్ల లక్ష్మి సాంబశివరావు సోమవారం సందర్శించా, బూస్టర్ టీకా వేసే విధానం వైద్య సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బూస్టర్ టీకా వేయించుకోవాలని తద్వారా కరోనా మహమ్మారి నుండి ప్రాణాలు కాపాడుకోవచునన్నారు. ఎఎన్ఎం జి.పద్మ సర్పంచ్ లక్ష్మి సాంబశివరావుకు టీకా వేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి భవానీ, జి.వెంకటరమణ, బి.కృష్ణవేణి ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# జిజిహెచ్‌లో మంకీఫాక్స్ కలకలం!



గుంటూరు మెడికల్, ఆగస్టు 1, ప్రభాతవార్త : గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రిలో మంకీ ఫాక్స్ కలకలం రేపింది.మంకీఫాక్స్ లక్షణాలతో గతనెల 29వ తేదిన 8ఏండ్ల బాలుడు జిజిహెచ్‌లో చేరాడు.ఆ బాలుడికి శరీరంపై గడ్డలు రావడంతో బాలుడి తల్లిదండ్రులు ఆందోళన చెంది జిజిహెచ్‌కు తరలించారు.తొలుత వైద్యులు మంకీఫాక్స్ లక్షణాలుగా భావించి బాలుని నుంచి రక్తనమూనాలను సేకరించి పూణేలోని వైరాలజీ ల్యాబ్‌కు పంపించారు.మంకీఫాక్స్ వైరస్ రిపోర్టు నెగిటివ్‌గా వచ్చిందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి తెలిపారు.ప్రస్తుతం బాలుని ఆరోగ్యపరిస్థితి సాధారణంగా ఉందని ఆమె వివరించారు.

